పాఠశాలను ప్రారంభించిన డీజీపీ, సీఎస్



విద్యార్థులతో మాట్లాడుతున్న డీజీపీ జితేందర్, సీఎస్ రామకృష్ణారావు

కూకట్‌పల్లి/హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఐఐఎమ్ఏ పూర్వ విద్యార్థులు, హైదరాబాద్ చారిటబుల్ ట్రస్టు(ఐఐఎమ్ఏఏహెచ్‌సీటీ)ల సహకారంతో ఫతేనగర్‌లో ఉద్భవ్ పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజీపీ జితేందర్, సీఎస్ రామకృష్ణారావు, ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు రవికుమార్, ఐఐఎమ్ఏఏహెచ్‌సీసీటీ అధ్యక్షుడు శివ్‌రుంగ్‌టా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉద్భవ్ పాఠశాల కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి రమణమూర్తి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ సిగ్గుమాలిన చర్య

● కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి , జూలై 23(ఆంధ్రజ్యోతి): తన ఫోన్‌ను ట్యాప్ చేయడం సిగ్గుమాలిన చర్య అని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు పిలవడంతో రెండోసారి పోలీసుల ఎదుట ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను వదిలేసి తమలాంటి వారి ఫోన్‌లు ట్యాప్ చేయడం దుర్మార్గమన్నారు. ఈ చర్యలకు పాల్పడిన అధికారులను, వారికి ఆదేశాలు ఇచ్చిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మద్యం మత్తులో కారు పైకెక్కి యువకుడి హల్చల్



కారు పైకి ఎక్కిన సింహాచలం నాయుడు

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు మద్యం మత్తులో మంగళవారం రాత్రి మూసాపేట్ చౌరస్తా వద్ద హల్‌చల్ చేశాడు. రాత్రి 9గంటల సమయంలో మద్యం తాగిన సింహాచలం నాయుడు మూసాపేట్ చౌరస్తా వద్ద అమీర్‌పేట నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్తున్న కారును ఆపి గొడవకు దిగాడు. కారు పైకి అందులో ఉన్న వారిని భయభ్రాంతులకు గురిచేశాడు. అంతేకాకుండా రోడ్డుపై వెళ్తున్న వారితో గొడవ పడుతూ ట్రాఫిక్ సమస్యకు కారణమయ్యాడు. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి పోలీసులు అక్కడ ఉన్న వ్యక్తుల ద్వారా ఫిర్యాదు తీసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలోకి చొరబడ్డ దుండగుడు



జోనల్ కార్యాలయంలోకి చొరబడ్డ వ్యక్తి

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): మూసాపేట్‌లోని కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలోకి బుధవారం తెల్లవారుజామున ఓ అగంతకుడు చొరబడ్డాడు. కార్యాలయంలోని సందర్శకులు వేచివుండే హాల్‌లో ఉన్న ఇంటర్నెట్ సర్వర్‌ను ధ్వంసం చేశాడు. అనంతరం సర్వర్‌కు కలిపి ఉండే అన్ని వైర్లను కట్ చేశాడు. వెయిటింగ్ హాల్‌లో అలికిడి అవుతుండటంతో స్పందించిన భద్రతా సిబ్బంది లోపలికి వెళ్లి అతడిని పట్టుకుని కట్టేశారు. సిబ్బంది కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు, జోనల్ కార్యాలయం సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, సదరు వ్యక్తి తన పేరు సైతం చెప్పకపోవడంతో మతిస్థిమితం సరిగా లేనట్లు భావిస్తున్నారు. దుండగుడు ఇంటర్నెట్ కేబుళ్లను కట్ చేయడంతో కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల పరిధిలో పలు సేవలు నిలిచిపోయాయి.

యోగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

భెల్‌కాలనీ, జూలై 23(ఆంధ్రజ్యోతి): మాసశివరాత్రి పర్వదినం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని యోగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. శివాలయంలో ఉదయం స్వామివారికి విశేష ఫలపంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, యాగశాలలో మహామృత్యుంజయ హోమం నిర్వహించారు. సాయంత్రం నిత్యపూజలతో పాటు సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి యోగేశ్వరి సమేత యోగేశ్వర స్వామివారి దివ్య కల్యాణం జరిపించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు దత్తుశర్మ, సుబ్రహ్మణ్యం అధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్మికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎంఐజీ రామాలయంలో..

ఎంఐజీకాలనీని రామాలయంలో మాసశివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ఆవరణలోని ఉపాలయాల్లో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.



విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి



జోనల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
● నూతన పాఠశాల ప్రారంభం

కూకట్‌పల్లి , జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం బాలానగర్‌లోని దిల్‌కుషనగర్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. దిల్‌కుష్‌నగర్‌లో ఉన్న పేద విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఉండాలనే ఈ ప్రాంతంలో పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో హరీశ్‌చంద్ర, ప్రధానోపాధ్యాయులు అరుణజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇళ్ల అనుమతులపై చర్యలు తీసుకోవాలి

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపీహెచ్‌బీ కార్పొరేటర్‌తో కలిసి బుధవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిశారు. కేపీహెచ్‌బీ డివిజన్ వసంతనగర్, ఎస్ఆర్ఎస్ఐ కాలనీ, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1,2, సర్దార్‌పటేల్‌నగర్, సీబీసీఐడీ కాలనీ తదితర ప్రాంతాల్లో భవన నిర్మాణాల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ అనుమతులు ఉన్నా ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతి ఇవ్వకపోవడం ప్రజలను ఇబ్బంది పెట్టడమేనని, దీనిపై గతంలోనే కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జడ్‌సీని కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సిబ్బందితో దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తున్న అధికారులు

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో కమిషనర్ గంగాధర్, ఏఎంహెచ్ శ్రీనివాస్, ఏఈ తేజశ్రీ, సూపర్‌వైజర్ నరసింహులు బుధవారం పర్యటించారు. దత్తాత్రేయ కాలనీలో డెంగ్యూ జ్వరం వచ్చిన వారి ఇళ్ల, పరిసరాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ



కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండనక వాననక పనిచేసే పారిశుధ్య కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం కిట్లను అందజేస్తుందన్నారు. వారు పనిచేసే సమయంలో తప్పకుండా రక్షణ కిట్లను ఉపయోగించుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతలో కార్మికుల పాత్ర కీలకమైందని, కార్మికులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, శివరాజ్‌గౌడ్, ఎస్ఎఫ్ఏ వెంకట్‌రెడ్డి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యకు పరిష్కారం



పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ గడ్డ వద్ద తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుండటంతో కలుషిత తాగునీరు సరఫరా అవుతోంది. దీంతో వాటర్‌వర్క్స్ సిబ్బందితో కలిసి బుధవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఈ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తాగునీరు డ్రైనేజీ నీటితో కలిసి అపరిశుభ్రంగా సరఫరా కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక, డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సార్కోమా వ్యాధిపై అవగాహన ఉండాలి

బంజారాహిల్స్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఎముకలు, సాఫ్ట్ టిష్యూలో ఏర్పడే అరుదైన క్యాన్సర్ సార్కోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని అపోలో క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ్‌ఆనంద్ రెడ్డి అన్నారు. బోన్ క్యాన్సర్‌ను జయించిన పలువురిని అపోలో క్యాన్సర్ సెంటర్‌లో బుధవారం వైద్యులు సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రారంభ దశలో వ్యాధిని గుర్తిస్తే చికిత్స ద్వారా అరికట్టవచ్చని తెలిపారు. ఆర్థోపెడిక్ ఆంకాలజిస్టు డా. రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ బోన్ క్యాన్సర్ చికిత్సలు క్లిష్టమైనవే కాక శారీరకంగా చాలా కష్టతరమైనవన్నా రు. వ్యాధిని ఎదుర్కొని అసాధారణమైన దృఢ సంకల్పాన్ని ప్రదర్శించారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య నిపుణులు, డా.నిఖిల్ సురేశ్ (డైరెక్టర్ మెడికల్ ఆంకాలజీ), డా.కె.జె.రెడ్డి, డా. సుబ్బారెడ్డి, డా.అజేష్‌రాజేశ్ సక్సేనా, డా.రాముదాములూరి, డా.శ్రీనాథ్‌భరద్వాజ్ పాల్గొన్నారు.

రోడ్లపై నిలిచిన నీటిని వెంటనే తొలగించాలి

● అధికారులను ఆదేశించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



హఫీజ్‌పేట్ రోడ్డును పరిశీలిస్తున్న రంగనాథ్

మియాపూర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు రహదారులపై వర్షం నీరు నిలిచింది. బుధవారం కొండాపూర్ ఫ్లైఓవర్ నుంచి హఫీజ్‌పేట్ ఫ్లైవంతెన వరకు రోడ్డుపై నిలిచిన వర్షం నీటిని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లపై నిలిచిన వర్షం నీటిని వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

రోడ్లు జలమయం.. స్తంభిస్తున్న ట్రాఫిక్



గచ్చిబౌలిలో బురదమయంగా మారిన రహదారి

రాయదుర్గం, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఓ వైపు వర్షం, మరోవైపు తీవ్ర ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మూడునాలుగు రోజులుగా సాయంత్రం కురుస్తున్న వర్షానికి గచ్చిబౌలి, రాయదుర్గం, బయోడైవర్సిటీ, మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో రహదారులు జలమయం అవుతున్నాయి. దీంతో వాహనాలు నత్తనడకన సాగుతుండటంతో గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, కొండాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. నిమిషాల వ్యవధి ప్రయాణానికి గంటకు పైగా సమయం పడుతుండటంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడం ట్రాఫిక్ సిబ్బంది సైతం తలనొప్పిగా మారింది.

అన్ని ప్రాంతాల్లో నీటిని తొలగించాలి..

గచ్చిబౌలి, జూలై 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్లపై నీరు నిలవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మసీద్‌బండ, లింగంపల్లి ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగిస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అలాగే వదిలేయడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అన్ని ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీటిని తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



గుల్‌మొహర్ పార్కు వద్ద నిలిచిన ట్రాఫిక్



మసీద్‌బండలో రోడ్డుపై నిలిచిన వరద నీరు

కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ వివరాలు

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలను పలు సెక్టార్లులుగా విభజించారు. ఆయా సెక్టార్ల ఎస్ఐల వివరాలను ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి వెల్లడించారు.

ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి	9490617124
డీఐ రవికుమార్	93966 79666
పోలీస్‌స్టేషన్ రిసెప్షన్ నంబర్	040-27853952

● **సెక్టార్-1** : కె.లింగం (ఎస్సై): 8712568300
ప్రాంతాలు: రోడ్డు నంబర్ 1,2,3,4,5, ఫేజ్ 1,2, ధర్మారెడ్డికాలనీ జెఎన్‌టీయూ హైటెక్ సిటీ రోడ్డు నుంచి ఐజెఎం సర్కిల్, కేపీహెచ్‌బీ కాలనీ.

● **సెక్టార్-1ఎ** : మల్లేశం(ఎస్ఐపీ): 8712566914
ప్రాంతాలు: ఫేజ్-3 (టెంపుల్ బస్టాప్ నుంచి బ్రాండ్ ఫ్యాక్టరీ, కేపీహెచ్‌బీ కాలనీ)

● **సెక్టార్-2** : వి.మౌనికారెడ్డి(డబ్ల్యూఎస్సై): 8712568316
ప్రాంతాలు: కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-4, 5, మలేషియాటౌన్‌షిప్, లోధా, ఇండస్‌వన్‌సిటీ, నెక్సస్‌మాల్.

● **సెక్టార్-2ఎ** : నజీర్‌మాల్య(ఎస్ఐపీ): 8712568192
ప్రాంతాలు: కేపీహెచ్‌బీ ఫేజ్-7, 9

● **సెక్టార్-3** : ఎం.శ్రీలతారెడ్డి (డబ్ల్యూఎస్సై): 8712568337
ప్రాంతాలు: ధర్మారెడ్డికాలనీ ఫేజ్-2, సాయినగర్, ఎస్ఎస్ కాలనీ, జెఎన్‌టీయూ క్యాంపస్, కేపీహెచ్‌బీ ఫేజ్-6.

● **సెక్టార్-3ఎ** : సంగమేశ్వర్ (ఎస్ఐపీ): 9849181108
ప్రాంతాలు: వసంతనగర్, సీబీసీఐడీ కాలనీ, సర్దార్ పటేల్‌నగర్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ.

● **సెక్టార్-4** : జి.మన్యం (ఎస్ఐపీ): 8712566910
ప్రాంతాలు: హైదర్‌నగర్, రాంనరేష్‌నగర్, నందమూరినగర్, కొలన్ రాఘవరెడ్డి గార్డెన్, శ్రీనివాస్‌నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, వర్‌టెక్స్‌సద్గురు కృప, జయభారత్‌నగర్.

● **సెక్టార్-5** : ఈ.రూప (డబ్ల్యూఎస్సై): 8712568221
ప్రాంతాలు: వెస్ట్రన్‌హిల్స్, హెచ్ఎంటీహిల్స్, సెవెన్‌హిల్స్, నాగార్జున హోమ్స్, ఎంఎన్ఆర్ కళాశాల, ఆదిత్యనగర్, సాయిప్రశాంత్ నగర్.

● **సెక్టార్-5ఎ** : కె.శ్రీనివాస్‌యాదవ్ (ఎస్ఐపీ): 8179144187
ప్రాంతాలు: అడ్డగుట్ట, సమతానగర్, శంషిగూడ, జలవాయువిహార్, తులసీనగర్.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 23(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి.గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.రమేష్	9909732030
హైదర్‌నగర్, సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ	7337557252
మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు.రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

ఘనంగా బీఎంఎస్ వ్యవస్థాపక దినోత్సవం



జెండాను ఎగరవేస్తున్న నాయకులు

గచ్చిబౌలి, జూలై 23(ఆంధ్రజ్యోతి): బీఎంఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కార్యాలయం ఆవరణలో బీఎంఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఇక్బాల్, గణేష్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



హఫీజ్‌పేట్ రహదారిని పరిశీలిస్తున్న రంగనాథ్

రోడ్లపై నిలిచిన నీటిని వెంటనే తొలగించాలి

- అధికారులను ఆదేశించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

మియాపూర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు రహదారులపై వర్షం నీరు నిలిచింది. బుధవారం కొండాపూర్ ఫ్లైఓవర్ నుంచి హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ వరకు రోడ్డుపై నిలిచిన వర్షం నీటిని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లపై నిలిచిన వర్షం నీటిని వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం: కార్పొరేటర్ శ్రీకాంత్



డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అధికారులు

మియాపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ ముజాఫర్ హైమ్మద్ నగర్, దీప్తిశ్రీనగర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్‌ను కోరగా బుధవారం జలమండలి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, కాలనీలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, డీజీఎం నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డికి నివాళి



తెలంగాణవాది, ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుంభం మధుసూదన్‌రెడ్డి అంత్యక్రియలు రాయదుర్గంలోని మహాప్రస్థానంలో బుధవారం నిర్వహించారు. భౌతిక కాయం వద్ద మాజీ మంత్రి హరీశ్‌రావు, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

- రాయదుర్గం, ఆంధ్రజ్యోతి



పాండురావు చిత్రపటానికి నివాళులర్పించిన కార్మిక సంఘాల నాయకులు

కార్మికుల సంక్షేమానికి పాండురావు ఎనలేని కృషి

భెల్‌కాలనీ, జూలై 23(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధి కోసం కృషి చేసినవారి సేవలు చిరస్థాయిగా మిగిలిపోతాయని ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం జాతీయ నాయకుడు జి.ఎల్లయ్య పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ ఆర్‌సీ.పురం యూనిట్‌లో నాలుగు దశాబ్దాలుగా కార్మిక సంఘాల్లో కీలక పాత్ర పోషించి, సమస్యల పరిష్కారం కోసం పోరాడిన విశ్రాంత సీనియర్ కార్మిక నాయకుడు పాండురావు చెందడంతో సంఘం కార్యాలయంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రెహమాన్, ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు కొండారెడ్డి, సంజీవ, మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, సురేష్, మధు, మధుసూదన్‌రెడ్డి, ధన్‌రాజ్, బాలకిష్టయ్య, దేవేంద్రచారి, ప్రసాద్, రాంచందర్ పాల్గొన్నారు.

పట్టు చిక్కకుండానే బదిలీ

- రెండు మూడు నెలలకే అధికారుల బదిలీలతో ప్రజలకు ఇబ్బందులు
- తమ పరిధిలోని ప్రాంతాలపై అవగాహన వచ్చేలోపే ట్రాన్స్‌ఫర్
- టౌన్‌ప్లానింగ్ విభాగంపై తీవ్రమైన ప్రభావం
- పర్యవేక్షణ లేకపోవడంతో జోరుగా అక్రమ నిర్మాణాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందంటున్న ప్రజలు



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం

మియాపూర్, చందానగర్ జూలై 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జంట సర్కిళ్లలోని చందానగర్, శేరిలింగంపల్లి పరిధిలోని అధికారుల బదిలీలు ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. వివిధ రకాల దరఖాస్తులతో వచ్చే ప్రజలకు అధికారుల బదిలీలు శాపంగా మారాయి. ఇటీవల కాలంలో జంట సర్కిళ్లతో పాటు జోన్ కమిషనర్ కార్యాలయంలోని వివిధ విభాగాలలో అధికారులను కేవలం మూడు నుంచి అరు నెలల వ్యవధిలోనే బదిలీ అవుతున్నారు. ఈ ప్రాంతంపై అవగాహన రాకముందే బదిలీ కావడం ఇబ్బందికరంగా మారుతోంది. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నుంచి జంట సర్కిళ్ల అయిన చందానగర్, శేరిలింగంపల్లి పరిధిలోని డిప్యూటీ కమిషనర్లు మూడు నెలల నుంచి ఆరు నెలల లోపే బదిలీ కావడం పరిపాటిగా మారింది.

చైన్‌మెన్ల కొరతతో ఇబ్బందులు

జంట సర్కిళ్ల పరిధిలోని పట్టణ ప్రణాళిక విభాగంలో ఏసీపీ, టీపీఎస్, చైన్‌మెన్లు రెండు నెలలకే బదిలీ అవుతున్నారు. కొత్తగా వచ్చిన వారికి రెండు సర్కిళ్ల బాధ్యతలు అప్పగిస్తుండటంతో వారు ఎక్కడ పనిచేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంటోంది. చందానగర్, శేరిలింగంపల్లి సర్కిళ్లలో గత రెండు నెలలుగా చైన్‌మెన్ల కొరత తీవ్రంగా ఉంది. దీంతో పట్టణ ప్రణాళిక విభాగంలో తలనొప్పిగా మారింది. ఇక్కడ ఉన్న చైన్‌మెన్లను బదిలీ చేయడం, కొత్తవారితో భర్తీ చేయకపోవడంతో అసలు కిందిస్థాయిలో ఏం జరుగుతుందో అర్థంకాని వ్యవహారంగా మారింది. ఇదే అదనుగా చేసుకొని రెండు సర్కిళ్ల పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇక్కడ చైన్‌మెన్లు లేకపోవడం, కొత్తగా వచ్చిన అధికారులకు ఈ ప్రాంతంపై అవగాహన వచ్చేలోపే బదిలీ అవుతుండటంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున గండి పడుతోందని ప్రజలు అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోనే అత్యధికంగా నిర్మాణాలు జరిగే ఈ ప్రాంతాల్లో ప్రభుత్వానికి భారీగానే రాబడి ఉంటుంది. అయితే ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బదిలీల విషయంలో సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీరు రోడ్డుపాలు

గచ్చిబౌలి, జూలై 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి గోపీనగర్‌లో ఏడాది కాలంగా తాగునీరు ప్రధాన లైన్ లీకేజీ కారణంగా విలువైన తాగునీరు రోడ్డు పాలవుతోంది. ఈ విషయాన్ని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని గోపీనగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలాది లీటర్ల నీరు వృథా అవుతోందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో కమిషనర్ గంగాధర్, ఏఎంహెచ్ శ్రీనివాస్, ఏఈ తేజశ్రీ, సూపర్‌వైజర్ నరసింహులు బుధవారం పర్యటించారు. దత్తాత్రేయ కాలనీలో డెంగ్యూ జ్వరం వచ్చిన వారి ఇళ్లు, పరిసరాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యకు పరిష్కారం

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ గడ్డ వద్ద తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుండటంతో కలుషిత తాగునీరు సరఫరా అవుతోంది. దీంతో వాటర్‌వర్క్స్ సిబ్బందితో కలిసి బుధవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఈ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తాగునీరు డ్రైనేజీ నీటితో కలిసి అపరిశుభ్రంగా సరఫరా కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక, డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

మద్యం మత్తులో కారు పైకెక్కి యువకుడి హల్చల్



కారు పైకి ఎక్కిన సింహాచలం నాయుడు

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు మద్యం మత్తులో మంగళవారం రాత్రి మూసాపేట్ చౌరస్తా వద్ద హల్‌చల్ చేశాడు. రాత్రి 9గంటల సమయంలో మద్యం తాగిన సింహాచలం నాయుడు మూసాపేట్ చౌరస్తా వద్ద అమీర్‌పేట నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్తున్న కారును ఆపి గొడవకు దిగాడు. కారు పైకి అందులో ఉన్న వారిని భయభ్రాంతులకు గురిచేశాడు. అంతేకాకుండా రోడ్డుపై వెళ్తున్న వారితో గొడవ పడుతూ ట్రాఫిక్ సమస్యకు కారణమయ్యాడు. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి పోలీసులు అక్కడ ఉన్న వ్యక్తుల ద్వారా ఫిర్యాదు తీసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ



కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండనక వాననక పనిచేసే పారిశుధ్య కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం కిట్లను అందజేస్తుందన్నారు. వారు పనిచేసే సమయంలో తప్పకుండా రక్షణ కిట్లను ఉపయోగించుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతలో కార్మికుల పాత్ర కీలకమైందని, కార్మికులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, శివరాజ్‌గౌడ్, ఎస్ఎఫ్ఏ వెంకట్‌రెడ్డి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఇళ్ల అనుమతులపై చర్యలు తీసుకోవాలి



జడ్సీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హైదర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపీహెచ్‌బీ కార్పొరేటర్‌తో కలిసి బుధవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిశారు. కేపీహెచ్‌బీ డివిజన్ వసంతనగర్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1,2, సర్దార్‌పటేల్‌నగర్, సీబీసీఐడీ కాలనీ తదితర ప్రాంతాల్లో భవన నిర్మాణాల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ అనుమతులు ఉన్నా ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతి ఇవ్వకపోవడం ప్రజలను ఇబ్బంది పెట్టడమేనని, దీనిపై గతంలోనే కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జడ్సీని కోరారు. కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

యోగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

భెల్‌కాలనీ, జూలై 23(ఆంధ్రజ్యోతి): మాసశివరాత్రి పర్వదినం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని యోగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. శివాలయంలో ఉదయం స్వామివారికి విశేష ఫలపంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, యాగశాలలో మహామృత్యుంజయ హోమం నిర్వహించారు. సాయంత్రం నిత్యపూజలతో పాటు సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి యోగేశ్వరి సమేత యోగేశ్వర స్వామివారి దివ్య కల్యాణం జరిపించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు దత్తుశర్మ, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్మికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎంఐజీ రామాలయంలో..

ఎంఐజీకాలనీని రామాలయంలో మాసశివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ఆవరణలోని ఉపాలయాల్లో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.



గచ్చిబౌలిలో బురదమయంగా మారిన రహదారి



మసీద్‌బండలో రోడ్డుపై నిలిచిన వరద నీరు

రోడ్లు జలమయం.. స్తంభిస్తున్న ట్రాఫిక్

రాయదుర్గం, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఓ వైపు వర్షం, మరోవైపు తీవ్ర ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మూడునాలుగు రోజులుగా సాయంత్రం కురుస్తున్న వర్షానికి గచ్చిబౌలి, రాయదుర్గం, బయోడైవర్సిటీ, మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో రహదారులు జలమయం అవుతున్నాయి. దీంతో వాహనాలు నత్తనడకన సాగుతుండటంతో గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, కొండాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. నిమిషాల వ్యవధి ప్రయాణానికి గంటకు పైగా సమయం పడుతుండటంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడం ట్రాఫిక్ సిబ్బంది సైతం తలనొప్పిగా మారింది.



గుల్‌మొహర్ పార్కు వద్ద నిలిచిన ట్రాఫిక్

అన్ని ప్రాంతాల్లో నీటిని తొలగించాలి..

గచ్చిబౌలి, జూలై 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్లపై నీరు నిలవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మసీద్‌బండ, లింగంపల్లి ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగిస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం అలాగే వదిలేస్తున్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. అన్ని ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీటిని తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



అధికారులకు నీటి సమస్యను వివరిస్తున్న కావలి గణేష్

'3వ వార్డులో నీటి సమస్యను పరిష్కరించండి'

దుండిగల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ గ్రామం 3వ వార్డులో నీటి సమస్య తీర్చాలని అధికారులను మాజీ సర్పంచ్ కావలి గణేష్ కోరారు. బుధవారం ఏఈ సురేందర్‌నాయక్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌కు 3వ వార్డులో నెలకొన్న నీటి సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన అధికారులు 3వ వార్డులో పర్యటించి త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నర్సింగరావు, మహేష్, ముకిత్, నాగరాజు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ పత్రాలను అందజేస్తున్న కార్పొరేటర్ జగన్, బీఆర్ఎస్ నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీల అందజేత

కుత్బుల్లాపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ జగద్గిరినగర్‌కు చెందిన పి. నారాయణ, గాజులరామారం డివిజన్ భవానీనగర్‌కు చెందిన మహ్మద్ అహ్మద్‌అలీ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆర్థిక స్తోమత సరిగా లేక చికిత్స చేయించుకోలేకపోతున్నాడు. ఈ విషయాన్ని కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్ తదితరులు ఎమ్మెల్యే వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నారాయణకు రూ. 2 లక్షలు, మహ్మద్ అహ్మద్‌అలీకి రూ.1.5 లక్షలను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీలను లబ్ధిదారుల కుటుంబసభ్యులకు బుధవారం చింతల్ క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ జగన్, రుద్ర అశోక్, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వేణుయాదవ్, గాజులరామారం డివిజన్ నాయకుడు కమలాకర్ అందజేశారు.



నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే భారీ ఉద్యమం: ఎస్ఎఫ్ఐ

షాపూర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. ఎస్ఎఫ్ఐ మేడ్చల్ శాఖ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మండల నాయకుల ఆధ్వర్యంలో బంద్‌ను నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతోనే బంద్ నిర్వహించామన్నారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని, కేజీబీవీలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఉద్యమం చేపడతామని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ స్పష్టం చేసింది. బంద్‌లో కుత్బుల్లాపూర్ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, రెహ్మాన్, చరణ్, సహాయకార్యదర్శులు మణిదీప్, నందు, వాసిస్ట్ మండల కమిటీ సభ్యులు రహమత్, అర్షద్, ప్రభురాజ్, నాగచైతన్య పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు: యూఎస్ఎఫ్ఐ

యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ విజయవంతమైందని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ అన్నారు. చలో సెక్రటేరియట్ నేపథ్యంలో తనతో పాటు యూఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. శాంతియుతంగా, ప్రజాస్వామిక బద్ధంగా నిరసన వ్యక్తం చేసే హక్కును కూడా అణిచివేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాలను ఆపలేదని చంద్రకాంత్ పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భవిష్యత్ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

జీడిమెట్ల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం సరిగా లేని ఓ వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఆచూకీ లేకుండాపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్విన్ కాలనీలోని ధరణినగర్‌కు చెందిన కట్టా శ్రీనివాసులు (55)కు కొంత కాలంగా మతిస్థిమితం సరిగా ఉండటం లేదు. గత నెల 11వ తేదీ నుంచి ఇతను ఆచూకీ లేకుండాపోయాడు. కుటుంబ సభ్యులు అన్ని చోట్ల గాలించినా ఫలితం లేకపోవడంతో జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీనివాసులు



ఎన్టీఆర్‌నగర్ రోడ్డులో తిరుగుతున్న వీధి కుక్కలు

ఎన్టీఆర్ నగర్‌లో వీధి కుక్కల స్వైరవిహారం

కుత్బుల్లాపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్, పద్మానగర్ ఫేజ్-1 కాలనీల నుంచి కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని దిల్‌కుష్‌నగర్ వెళ్లే రోడ్డులో వీధి కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రోడ్డుపై గుంపులుగా సంచరిస్తూ అటుగా ప్రయాణించే వారి వెంట పడుతున్నాయని, కుక్కలుంటా యనే భయంతో మరో రోడ్డు మీదుగా ప్రయాణం చేయాల్సి వస్తోందని పలువురు చెప్తున్నారు. అధికారులు స్పందించి కుక్కల భయం నుంచి తమను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

పొంచి ఉన్న విద్యుత్ ముప్పు!

- తీగలను తాకుతున్న చెట్లకొమ్మలు
- గాలి వీచినప్పుడల్లా నిప్పు రవ్వలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు

కుత్బుల్లాపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): చింతల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మల వల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల కొమ్మలు తీగలను తాకుతుండగా, మరికొన్ని చోట్ల భారీ కొమ్మలు విరిగి తీగలపై పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. అలాగే, పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చెట్టు తీగలు ప్రమాదకరంగా అల్లుకొని ఉన్నాయి.

- ప్రధానంగా భగత్‌సింగ్‌నగర్ శ్మశానవాటిక నుంచి చింతల్ బస్టాండ్‌కు వెళ్లే రోడ్డులో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రోడ్డుకు కుడివైపు కాలనీలోని ఇల్లు ఉండగా, ఎడమవైపు హెచ్ఎంటీ అటవీ ప్రాంతం చుట్టూరా ప్రహరీ ఉంది. అయితే ప్రహరీ లోపల చెట్లు భారీగా పెరిగి గాలి వీచినప్పుడు తీగలను తాకుతుండగా, కొన్నిచోట్ల కొమ్మలు, ఎండిన చెట్ల మొద్దులు తీగలపై వేలాడుతున్నాయి. దీంతో గాలి వీచినప్పుడు చెట్ల కొమ్మల నుంచి నిప్పు రవ్వలు వస్తున్నాయని, దీంతో ఎప్పుడు ప్రమాదం ముంచు కొస్తుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.
- ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని స్థానికులతో పాటు ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు కోరుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన చెట్ల తీగలు



తీగలపై పడిపోయేలా ఉన్న చెట్లు



తీగలపై వేలాడుతున్న ఎండిన చెట్టు కొమ్మలు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● ఎమ్మెల్యే వివేకానంద్

గాజులరామారం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాగుతుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ ఆక్సిజన్ పార్కు వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పచ్చదనాన్ని పెంపొందిస్తే సకాలంలో సంవృద్ధిగా వర్షాలు పడి, వాతావరణం సమతుల్యంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే కార్యక్రమంలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, బీట్ ఆఫీసర్ ఎండీ అర్షద్, దూలపల్లి రేంజ్ సిబ్బంది , నాయకులు పాల్గొన్నారు.



వన మహోత్సవంలో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే వివేకానంద్



బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న శ్రీశైలంగౌడ్

హెచ్ఏఎల్ కాలనీలో బస్ షెల్టర్ ప్రారంభం

షాపూర్‌నగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): హెచ్ఏఎల్ కాలనీలో కొత్తగా నిర్మించిన బస్ షెల్టర్‌ను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ బుధవారం ప్రారంభించారు. శ్రీమతి దుండుముల్ల రాధమ్మ, వెంకట రంగారెడ్డిల జ్ఞాపకార్థం దుండుముల్ల ఇంద్రసేనారెడ్డి ఈ బస్ షెల్టర్‌ను నిర్మించారు. అనంతరం ఇంద్రసేనారెడ్డిని శ్రీశైలంగౌడ్ శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్, చిత్తారమ్మ ఆలయం చైర్మన్ కూన అంతయ్యగౌడ్, ఆర్. బాల్‌రాజ్, మహేందర్‌రెడ్డి, ఇంద్రసే నాగుప్తా, లక్ష్మీనారాయణరెడ్డి, ఎల్లారెడ్డి, డి.సంజీవరెడ్డి, ఎం. సంజీవరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీరాములు, శివ, ఆరీఫ్, నబి, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమను నిరాకరిస్తోందని యువతిపై కత్తితో దాడికి పథకం

● పట్టుకొని పోలీసులకు అప్పగించిన కుటుంబ సభ్యులు

జీడిమెట్ల,జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకోవాలని రెండేళ్లుగా యువతిని వేధిస్తున్న ఓ యువకుడు చివరకు ఆమెపై కత్తితో దాడి చేసేందుకు పథకం పన్ని వేచి చూస్తున్నాడు. ఈ విషయం పసిగట్టిన యువతి తన కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన వచ్చి సదరు ప్రేమోన్మాదిని పట్టుకొని చితకబాది జీడిమెట్ల పోలీసులకు అప్పగించారు. యువతి అప్రమత్తంగా ఉండటంతోనే తృటిలో ప్రాణాలతో బయటపడిందని కుటుంబసభ్యులు తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాద్ జిల్లా మొదుగుల గూడెంలో నివాసం ఉన్న సమయంలో ఓ యువతితో రెండేళ్ల కిత్రం వినయ్ (21) అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. అత ను యువతికి మాయమాటలు చెప్పి తన వెంట తీసుకెళ్లాడు. ఈ వి షయమై యువతి కుటుంబ సభ్యులు అక్కడి సిరోల్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. ఈ కేసులో స్థానిక పోలీసులు ఇరు కుటుంబాల మధ్య రాజీ కుదిర్చారు. యువతితో ఎలాంటి సంబంధం ఉండకూడదని చెప్పి అగ్రిమెంట్ రాయించుకున్నారు. దానికి వినయ్ అంగీకరించాడు. ఆ తర్వాత యువతి కుటుంబం నగరానికి వచ్చి గాజులరామారం ప్రాంతంలో నివాసం ఉంటోంది. యువతి స్థానికంగా ఉన్న సూపర్‌మార్కెట్‌లో కొంతకాలంగా పని చేస్తోంది. ఈ విషయం తెలుసుకున్న వినయ్ నగరానికి వచ్చి ప్రేమిస్తున్నానని, తనను పెళ్లి చేసుకోవాలని సదరు యువత వెంట పడి కొంత కాలంగా వేధిస్తున్నాడు. యువతితో పాటు ఆమె కుటుంబ సభ్యులు వ్యతిరేకిస్తున్నా.. వినయ్ ఆమె వెంటపడుతూనే ఉన్నాడు. తాజాగా బుధవారం యువతి పని చేసున్న సూపర్‌మార్కెట్‌కు వచ్చి అక్కడే కత్తిని కొనుగోలు చేశాడు. యువతికి కత్తిని చూపిస్తూ ఆమెను భయపెట్టేందుకు యత్నించాడు. తన ప్రేమను నిరాకరిస్తున్న యువతిపై దాడి చేసేందుకు అక్కడే వేచి చూస్తున్నాడు. ఇది గమనించిన యువతి స్టోర్ రూమ్‌లోకి వెళ్లి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు వినయ్‌ను చితకబాది పోలీసులకు అప్పగించారు. అతడి వద్దనుంచి పోలీసులు కత్తిని స్వాధీనం చేసుకున్నారు. యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మొక్కజొన్న కంకులు విక్రయిస్తున్న మహిళ

చినుకులు పడుతుంటే.. మొక్కజొన్న తింటుంటే!

పేట్‌బషీరాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : చినుకులు పడుతుంటే మొక్కజొన్న కంకులు తింటుంటే ఆ మజానే వేరు. రుచికి రుచి, ఆరోగ్యానికి మేలు. మొక్కజొన్నలో అనేక రకాల పోషకాలు దాగి ఉన్నాయి. న్యూట్రీయలు, విటమిన్‌లు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంతో వ్యాధులపై పోరాడే శక్తిని మొక్కజొన్న పెంపొందిస్తుంది. ఆరోగ్య ప్రయోజనాల రీత్యా తరచూ మొక్కజొన్నతో చేసిన ఆహార పదార్థాలను తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎముకలను బలంగా మార్చడంతో పాటు కిడ్నీలో రాళ్ల రాకుండా చేస్తుందంటున్నారు.



ఫలహార బండి ఊరేగింపులో మహిళలు

వైభవంగా ఫలహార బండి ఊరేగింపు

జీడిమెట్ల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో బోనాల వేడుకల్లో భాగంగా ఫలహార బండి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. కార్యక్రమానికి జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ, ఎస్ఐ హాజరయ్యారు. కాలనీ వాసులు వీరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'డ్రంకెన్ డ్రైవ్'లో పటుబడ్డ ఇద్దరికి రెండు రోజుల జైలు

పేట్‌బషీరాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మద్యం తాగి వాహనాలు నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడిన ఇద్దరు వాహనదారులకు మేడ్చల్ అత్వెల్లి మేజిస్ట్రేట్ రెండు రోజులు జైలు శిక్ష విధించారు. శిక్షపడిన ప్రసాద్, నర్సింహ అనే వాహనదారులు పోలీసులు బుధవారం చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ సందర్భంగా అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు మాట్లాడుతూ, వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడపొద్దని కోరారు. ఎవరైనా తాగి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చి శిక్షపడేలా చేస్తామని సీఐ హెచ్చరించారు. ఇప్పటి వరకు అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 634 మంది పట్టుబడ్డారన్నారు. 9 మందికి మేజిస్ట్రేట్ సామాజిక సేవ, జైలు శిక్ష విధించారన్నారు.



అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన వేస్ట్ మెటీరియల్

రామ్‌కీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

దుండిగల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లోని రామ్‌కీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లో బుధవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్లాంట్‌లో నిలువ చేసిన కెమికల్ వేస్ట్‌లో రియాక్షన్ జరిగి మంటలు ఎగసి పడ్డాయి. మంటలు పెద్ద స్థాయిలో రావడంతో సమీపంలోని తండా వాసులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. మంటలను రామ్‌కీ సిబ్బంది, ఫైర్ సిబ్బంది ఫోమ్ సహాయంతో అదుపు చేశారు దీంతో చుట్టు పక్కల ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. మంటలు ఆరిపోయినా పొగ, కెమికల్ విషవాయువల ఘాటుతో ప్రజలు ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ, తమ నివాసాలకు సమీపంలో ఉన్న రామ్‌కీ వేస్ట్ ప్లాంట్‌తో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని, అనేకసార్లు అగ్ని ప్రమాదాలు జరిగాయని, దుర్వాసనతో అల్లాడుతూ, అనారోగ్యం పాలవుతున్నామన్నారు. ఈ ప్లాంట్‌ను ఇక్కడి నుంచి దూరంగా వేరే ప్రాంతానికి తరలించాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై కాలుష్య నియంత్రణ బోర్డు ఈఈ రాజేందర్ మాట్లాడుతూ, కెమికల్ రియాక్షన్‌తోనే మంటలు వ్యాపించాయని, సకాలంలో మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పిందన్నారు.

రోడ్లను ముంచెత్తుతున్న మురుగు



బాపూనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగు



పద్మానగర్ రింగురోడ్డులో ఇదీ పరిస్థితి

● దుర్గంధంతో ప్రజల అవస్థలు

కుత్బుల్లాపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పొంగిపోతున్నాయి. బాపూనగర్, పద్మానగర్ రింగురోడ్డు, శ్రీనివాస్‌నగర్, సంజీవయ్యనగర్, వాజ్‌పాయినగర్‌ల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ప్రధానంగా బాపూనగర్ రోడ్ నంబర్ 1, పద్మానగర్ రింగురోడ్డు, తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో వర్షం వచ్చిన ప్రతిసారీ నరకమయంగా మారుతోందని స్థానికులు తెలుపుతున్నారు. డ్రైనేజీ మురుగంతా పొంగుతూ రోడ్ల పారుతుండటంతో దుర్గంధం వస్తుందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.